క్లుప్తంగా

కోట సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటసత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల సమీపంలోని కోటసత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లెలోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటసత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని, సత్యమణికంతేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, కుంకుమ పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జెడ్పీ బాలుర పాఠశాలలో వృద్ధుడు మృతి

మార్కాపురం టౌన్: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం సుమారు 80 ఏళ్ల వయసున్న వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి ఫొటోను పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ సామాజిక మాధ్యమాల్లో ఉంచడంతో మధ్యాహ్నానికి కుటుంబ సభ్యులు గుర్తించారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ఈశ్వర్‌రెడ్డి ఇటీవల పెన్షన్ తీసుకొని కాశీనాయన ఆశ్రమానికి వెళ్లాడని, అక్కడ నుంచి వస్తూ స్కూల్లో సేద తీరేందుకు ఆగి, అనారోగ్య సమస్యతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎస్సై అప్పగించారు.

భక్తి శ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



ప్రత్యేక అలంకరణలో అల్లూరి పోలేరమ్మతల్లి

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారు, కళాశాల రోడ్డులోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అల్లూరి పోలేరమ్మ ఆలయానికి భక్తులు కుంకుమ బండ్లతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు.

14న ద్వితయ వార్షికోత్సవం

పట్టణంలోని కళాశాల రోడ్డులో ఉన్న పోలేరమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఈనెల 14వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, లలితా సహస్ర నామార్చన, మధ్యాహ్నం భక్తులకు అన్నవితరణ, సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఉత్సవం, రాత్రి అమ్మవారికి ప్రత్యేక హారతి ఉంటుందని కమిటీ ప్రతినిధి ధారా చెన్నకేశవులు తెలిపారు.



అధ్వానంగా ఉన్న ఇరిగేషన్ కార్యాలయం పరిసరాలు



ఆర్‌అండ్‌బీ కార్యాలయం

ఇవి ప్రభుత్వ కార్యాలయాలే!

కంభం:

ప్రభుత్వ కార్యాలయాల చిల్లచెట్లకు ఆవాసాలుగా మారుతున్నాయి. మండల కేంద్రమైన కంభం పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ కందులాపురం కూడలిలో కొలువై ఉంటాయి. ముఖ్యంగా ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయాల పరిసరాలు చిల్లచెట్లతో నిండిపోయాయి. ఆవులు, కుక్కలు, ఇతర జంతువులకు ఆవాసాలుగా మారాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలైతే మందుబాబులు అడ్డాగా కూడా మారాయి. కార్యాలయ పరిసరాలు అధ్వానంగా ఉండటంతో పరిసరాల్లో పాములు, ఇతర కీటకాలు సంచరిస్తున్నాయని అక్కడికి వచ్చే ప్రజలు చెబుతున్నారు. పోలీస్‌స్టేషన్ చుట్టూ చిల్లచెట్లతో నిండిపోయి అధ్వాన్నంగా ఉండగా ఇటీవల ఎస్పీ



డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం ఇలా..

తనిఖీ చేయనున్నట్లు సమాచారం అందడంతో యుద్ధప్రాతిపదికన చెట్లను జేసీబీల సహాయంతో తొలగించి శుభ్రం చేయించారు. మిగిలిన వాటిని ఎప్పటికి పట్టించుకుంటారో చూడాలి మరి.

మార్జిన్ మూత.. రోడ్డంతా రోత!



రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షం నీరు

పొదిలి: చిత్రంలో కనిపిస్తున్నది ఒంగోలు–కర్నూలు హైవే రోడ్డు. ఓ మోస్తరు వర్షం కురిసిందంటే చాలు ప్రధాన రహదారి కాస్తా డ్రెయినేజీలా మారిపోతోంది. మార్జిన్ ఆక్రమణలు, దుకాణాల ముందు మట్టి తోలి మెరక చేయడంతో వర్షం నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. బస్సులు, లారీలు ప్రయాణించే సమయంలో అందరూ దూరంగా వెళ్లాల్సి వస్తోంది. లేదంటే మురుగు నీరు ఎగజిమ్ముతోంది. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్ సరిచేయించాలని, డ్రెయినేజీ నిర్మాణంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

‘పేకాట ఆడామని ఎస్సై కొట్టాడు’



గిద్దలూరు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

- గిద్దలూరు ఏరియా వైద్యశాలలో చేరిన నలుగురు వ్యక్తులు
- కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేశామంటున్న ఎస్సై

కొమరోలు: పేకాట ఆడుతూ పట్టుబడిన తమను ఎస్సై చితకబాదాడని నలుగురు వ్యక్తులు గిద్దలూరులోని ఏరియా వైద్యశాలలో చేరారు. అందిన సమాచారం మేరకు వివరాలు.. తాటిచెర్ల గ్రామ పొలాల్లో ఆదివారం సాయంత్రం పేకాట ఆడుతున్న కోళ్ల రోశయ్య, బొమ్మని విజయ్ భాస్కర్, మేకల చిన్న నరసింహులు, మేకల లక్ష్మీ నరసయ్య, బొమ్మిని ఓబయ్యను ఎస్సై మధుసూదన్‌రావు అదుపులోకి తీసుకుని కొమరోలు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కౌన్సెలింగ్ అనంతరం ఇళ్లకు పంపించారు. వారిలో ఓబయ్య మినహా మిగిలిన అందరికీ గాయాలుండటంతో కుటుంబ సభ్యులు గమనించి గిద్దలూరులోని ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా తాటిచెర్ల గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని, పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని, వారిని అసలు కొట్ట

జూదరుల అరెస్ట్

గిద్దలూరు రూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 10 మందిని స్థానిక సీఐ వైవీ సోమయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్నారని సమాచారం అదడంతో సీఐ తన సిబ్బందితో సహా సంఘటనా స్థలం వద్దకు చేరుకుని పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.10,800 స్వాధీనం చేసుకున్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

కొమరోలు: మండలంలోని తాటిచెర్ల సమీపంలోని పొలాల్లో ఆదివారం స్థానిక ఎస్సై మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను అరెస్టు చేసి 320 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్‌రావు మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు

కొమరోలు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నుంచి 3 రోజుల పాటు సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 14వ తేదీ వరకు మండలంలోని 14 పంచాయతీల సర్పంచ్‌లకు, 13 మంది గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతులు ఉంటాయని, ఈ శిక్షణ కార్యక్రమాల్లో మధ్యాహ్నం భోజనవసతి ఏర్పాటు చేశామని తెలిపారు. తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల పంచాయితీలో నల్లమల అడవిలో వెలసిన శ్రీ వేనూతల కాటమరాజుస్వామి, గంగాభవానీ, మండల కేంద్రం పెద్దారవీడు గ్రామం సమీపంలో వెలసిన శ్రీ అంకాళమ్మ దేవతకు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు ఆలయం ప్రాంగణంలో పొంగళ్లు తయారు చేసి స్వామి వారికి సమర్పించారు. అంకాళమ్మ దేవతకు పసుపు, కుంకుమ, గాజులు, చీరలు మహిళలు కానుకగా ఇచ్చారు. కాటమరాజు ఆలయం చుట్టూ యాదవులు భక్తిశ్రద్ధలతో బొల్లావును నెత్తిన పెట్టుకుని తప్పెట్లతో ఊరేగింపు చేశారు.



అలంకరణలో శ్రీ వేనూతల కాటమరాజు స్వామి

ఘనంగా పోలేరమ్మ తల్లికి పొంగళ్లు

కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగులో పోలేరమ్మతల్లికి ఆదివారం పొంగళ్లు పెట్టి విశేష పూజలు నిర్వహించారు. గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీటీసీ కృష్ణవేణి కోటయ్యయాదవ్ ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ఆలయ ధ్వజ స్తంభం వద్ద పూజలు నిర్వహించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, నాయకులు బాలయ్య, మందలపు శ్రీనివాసరెడ్డి, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, టంగుటూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మతల్లి



ధ్వజ స్తంభం వద్ద పూజలు చేస్తున్న ఉడుముల

ప్రమాదకర బోరుకు కంచె ఏర్పాటు



మూత ఏర్పాటు చేయకముందు..



తర్వాత ఇలా..

సాక్షి ఎఫెక్ట్..

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల గ్రామ సమీపంలో పెదారికట్ల వెళ్లే రహదారి పక్కన పొలంలో ప్రమాదకరంగా ఉన్న బోరుపై ఆదివారం ‘సాక్షి’లో ‘ఎప్పుడు ఏం జరుగుతుందో’ శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న డీప్ బోరును కొనకనమిట్ల ఎస్సై కె.మాధవరావు పరిశీలించారు. రైతు బాలయ్యకు అవగాహన కల్పించి, బోరుపై మూత ఏర్పాటు చేయడంతోపాటు కంప వేయించారు.

వైఎస్సార్ సీపీ నేత పోలయ్యకు ఘన నివాళి



పోలయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం రూరల్: మండలంలోని చింతగుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భర్త పోలయ్య మృతదేహానికి ఆదివారం మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్.మాలకొండయ్య, తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్, కొండేపల్లి ఎంపీటీసీ సభ్యుడు కుందురు మల్లారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో అనవసర వివాదాలొద్దు

కొనకనమిట్ల: చిన్నచిన్న విషయాలకు గొడవలు పడకుండా ప్రశాంతంగా జీవించాలని, కొత్త చట్టాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మాధవరావు సూచించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని మునగపాడు గ్రామంలో పర్యటించి శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. కొత్త చట్టలు, న్యాయపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలసి ఉండాలని కోరారు. అనంతరం జాతీయ రహదారిపై కొనకనమిట్ల సమీపంలో పలు వాహనాలు తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్సై గోపాలకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



మునగపాడులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై మాధవరావు

కరాటేలో పొదిలి విద్యార్థుల ప్రతిభ

పొదిలి: విజయవాడలో ఆదివారం నిర్వహించిన కుంపూ, కరాటే జాతీయ స్థాయి పోటీల్లో పొదిలికి చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి బంగారు, రజత పతకాలు సాధించారు. కరాటే మాస్టర్ చిన్న రాజు వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు కటాస్‌లో హన్విక, శ్రీవాత్సల్య, వశిష్ట, సీహెచ్ సాలూమ్, వాజితారెడ్డి, షేక్ షాజియా, అబ్దుల్ షహీద్, రాకేష్, మధు విశ్వనాథ్, శశివర్ధన్, చైత్ర బంగారు పతకాలు సాధించారు. స్పారింగ్‌లో చిట్టెం షాలేమ్, జోయల్ జస్వంత్, షేక్.సూఫియా, కరీనా, సుమయా పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాస్టర్ చిన్న రాజును సన్మానించారు. కార్యక్రమంలో పి.మురళీ కృష్ణంరాజు, బి.వెంకట్, పి.నాయబ్‌రసూల్, ఎస్‌కే దరియావలి తదితరులు పాల్గొన్నారు.



మాస్టర్ చిన్న రాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

ఉడ్ కాంప్లెక్స్‌కు స్థలం కేటాయించాలి

- విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు
- పొదిలి యూనియన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

పొదిలి: కార్పెంటర్లకు ఉడ్ కాంప్లెక్స్ కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసరావు కోరారు. స్థానిక నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో పొదిలి నూతన కమిటీ ఎన్నిక, ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని కార్పెంటర్లకు సూచించారు. కార్పెంటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్పెంటర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చల్లా కృష్ణమోహన్, రాష్ట్ర యూనియన్ కోశాధికారి షంషీర్ తదితరులు ప్రసంగించారు. ముందుగా గాయత్రీ మాత, విశ్వకర్మ చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

పొదిలి యూనియన్ ప్రమాణ స్వీకారం

స్థానిక కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడిగా రాచర్ల వెంకట రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా షేక్.మస్తాన్‌వలి, కార్యదర్శిగా వడ్లమాని నారాయణ, కోశాధికారిగా గుత్తికొండ కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో జిల్లా యూనియన్ నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కోటిలింగాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి ఫణితపు సుధాకర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఈదుమూడి రవిప్రసాద్, వినుకొండ శ్యామల, మల్లిఖార్జున్, కార్యదర్శి జానిబాషా, యద్దనపూడి వీరబ్రహ్మం, నరసింహాచారి, నిమ్మల సూర్యనారాయణ, ఈ.కోటయ్య, సన్నమూరి సుబ్బారావు, ఎస్.నాగేశ్వరరావు, వంగవోలు చంద్రశేఖర్ పాల్గొన్నారు.